శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
SRI TV
మంగళవారం, 28 మే 2024





# జనసేనకు 10 లక్షల సహకారం అందజేసిన ఎరుబండి వెంకట్, శశి


జనసేన JANASENA

12.05.2024

జనసేనకు రూ. 10 లక్షలు సహకారం అందజేసిన ఎరుబండి వెంకట్, శశి



శతఘ్ని న్యూస్: డల్లాస్, ప్రముఖ వ్యాపారవేత్త, డల్లాస్ వాస్తవ్యులు వెంకట్ ఎరుబండి జనసేన పార్టీకి పది లక్షల సహకారం అందజేసారు. 25 ఏళ్లుగా అమెరికాలో స్థిరపడ్డ వెంకట్ ఎరుబండి స్వగ్రామం అత్తిలి. అంచలంచలుగా ఎదిగి అమెరికాలో సాఫ్ట్వేర్ సంస్థలు స్థాపించి అనేక మందికి ఉపాధి కల్పించారు. మాతృ దేశం మీద ప్రేమతో హైదరాబాద్, బెంగుళూరు, వైజాగ్లో ఆఫ్షోర్ ఆఫీసులు పెట్టి, యువతకు ఉద్యోగాలు కల్పించారు. కష్టాలలో ఉన్న అనేక మందికి విరాళాలు ఇచ్చారు.

## శ్రీమతి లోకం మాధవి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం



శతఘ్ని న్యూస్: విజయనగరం జిల్లా జనసేన కో–ఆర్డినేటర్ శ్రీమతి లోకం మాధవి ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో విజయనగరం జిల్లా నాయకులు మరియు నియోజకవర్గ సమన్వయకర్తలు మండల అధ్యక్షులు పాల్గొన్నారు.



## బొలిశెట్టి శ్రీనివాస్ మీద అభిమానాన్ని చాటుకున్న పెంకీ శ్రీను



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, పెంటపాడు మండలం, రావిగుంట వాస్తవ్యులు పెంకీ శ్రీను మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ అత్యధిక భారీ మెజారిటీతో గెలుపొందాలని నిర్మలగిరి మేరీ మాత చర్చి గౌరీపట్నం నందు భక్తి శ్రద్ధలతో సుమారు 350 మెట్లకు పైగా మోకాళ్ళతో ఎక్కి బొలిశెట్టి శ్రీనివాస్ మీద అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో చాపల రమేష్, సంధకరమణ, రాపాక ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వెబ్సైట్ నుండి కొండదొరలను తొలగించడం దుర్మార్గం: బంగురు రామదాసు

శతఘ్ని న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకు నియోజకవర్గం, జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ జాయింట్ సెక్రెటరీ బంగురు రామదాసు మాట్లాడుతూ ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో ఉన్న ఉప కులం కొండదొర కులస్తులను ప్రభుత్వ వెబ్సైట్ నుంచి తొలగించడం దుర్మార్గమని ఆయన అన్నారు. ఈ సమయంలో స్కూల్లో గాని, కాలేజీలో గాని చదువుకున్న విద్యార్థులకు కుల దృవీకరణ సర్టిఫికెట్ చేయించుకోవాలన్న ఇబ్బందులు పడుతున్నారని ప్రత్యేకంగా దీనిమీద ప్రభుత్వ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంతకుముందు కూడా గిరిజన ఉపకులాలను ప్రభుత్వ వెబ్సైట్ నుంచి తొలగించి ఉండడం జరిగింది. కావున గిరిజనులకు ద్రోహం జరుగుచున్న పట్టించుకోని ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యమే తక్షణమే గిరిజనుల కొరకు ఉన్నటువంటి ప్రభుత్వ వెబ్సైట్ నుంచి ఉపకులమైనటువంటి కొండ దొరలకు వెంటనే ప్రభుత్వ వెబ్సైట్ లో చేర్పించాలని అలాగే చదువుతున్నటువంటి విద్యార్థులకు కుల ధ్రువీకరణ పాత్ర ముఖ్యం కావున తక్షణమే ప్రభుత్వ అధికారులు ఈ యొక్క ఉపకులమైనటువంటి కొండ దొరలకు ప్రభుత్వ వెబ్సైట్లో చేర్పించి విద్యార్థుల యొక్క భవిష్యత్ కొరకు కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ల కొరకు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అధికారులు తక్షణమే నిర్ణయం తీసుకోవాలని జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా జాయింట్ సెక్రెటరీ అరకు నియోజకవర్గ నాయకుడు బంగురు రామదాసు డిమాండ్ చేయడం జరిగింది.




## దఫ దఫాలుగా గిరిజన జాతి అస్తిత్వంపై దాడులు




శతఘ్ని న్యూస్: ప్రభుత్వ అధికారిక వెబ్సైట్ నుంచి కొండదొర ఉపకులం తొలగించడానికి కారణాలు ఏమిటో ప్రజలకు తెలియజేయాలి. వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటినుంచి భగత, వాల్మీకి, గౌడు కులాలను తొలగించి అర్హత గలా పథకాలద్వారా పెట్టాల్సిన డబ్బులు కుదించగలిగింది. తాజాగా ఇప్పుడు కొండదొర కులం వంతు వచ్చింది దఫా దఫాలుగా ప్రతి ఒక్క కులంపై ప్రభుత్వ అధికారులు అమాయక గిరిజన ప్రజలను ఇటువంటి సమస్యల్లోకి నెట్టడం కచ్చితంగా వారి గిరిజన వ్యతిరేక విధానాలే ప్రధాన కారణంగా భావించవచ్చు. నా కులం నా ప్రజలు అంటూ ఎలక్షన్ వచ్చిన ప్రతిసారి బంధుత్వం కలుపుకునే కుహనా రాజకీయ వ్యభిచారం చేసే నాయకులెక్కడున్నారు.గిరిజన జాతిపై జరిగే ప్రతి దాడులకు గిరిజన సంఘాలే వ్యతిరేకించాల?పదవుల వ్యామోహంతో నాయకులు చేసే తప్పిదాలకు గిరిజనులు నష్టపోవాల? జాతికి దిశానిర్దేశం చేసేసమయంలో ఏం చేస్తున్నారు. ప్రభుత్వఅధికార యంత్రాంగం గాని,నాయకులు గాని నిస్సిగ్గుగా ఆదివాసీ తెగలపై ఈ కొత్త బ్రిటిష్ క్లోనింగ్ దాడులు ఏమిటో ప్రతి గిరిజనుడు తెలుసుకోవాలి. ఈరోజు గిరిజన ఉపకులాల కులాలవంతు, రేపటికి ఈ ప్రాంతం 5వ షెడ్యూల్ అధికరణాల నుంచి మినహాయింపు,ఇంకా ఈ ప్రాంతంలో గిరిజనులే లేరని? ఇక్కడ ప్రజలకు రిజర్వేషన్స్ అవసరం లేదని, వీరు విద్య, వైద్య,ఆర్థిక స్థితి లో మెరుగ్గా ఉన్నారని వైద్యం కోసం జిల్లా ఆస్పత్రులకు వెళ్ళడానికి అత్యాధునిక సాంకేతిక వాహనాలుగా పిలవబడే డోలీలు వాడుతున్నారని ప్రభుత్వం స్వయంగా ప్రకటించినా ఆశ్చర్యపోనవసరం లేదు. ప్రతిసారి ప్రభుత్వ అధికారిక వెబ్సైట్లలో ఒక్కోసారి ఒక గిరిజన ఉపకులాన్ని తొలగించి పథకాల లబ్ధిదారులను, విద్యార్థులను అనేక ఇబ్బందులు గురిచేయడం చూస్తుంటే కచ్చితంగా గిరిజనుల పట్ల దాడులుగానే బావించాల్సి ఉంటుంది. మేధావులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు నిమ్మకు నీరెత్తినట్టు కాకుండా జాతి ప్రయోజనం రీత్యా ఈ విషయాన్ని ఖండించాలి. సత్వరమే ఇటువంటి సమస్యలు ఇంకెన్నడు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పాడేరు నియోజకవర్గ జనసేనపార్టీ ఐటి ఇన్చార్జ్ అశోక్ సాలేబు కోరారు.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
మంగళవారం, 28 మే 2024

